
# ఆన్‌లైన్ గేమింగ్

amazon future engineer



ఆదిల్ కొత్త ఆటలను వెతకటం మరియు ఆన్‌లైన్‌లో తన స్నేహితులను సవాలు చేయడం ఇష్టపడతాడు. అతనికి ఇష్టమైన భాగం ఏమిటంటే? ప్రపంచం నలుమూలల నుండి ఆన్‌లైన్‌లోకి వచ్చిన ఆటగాళ్ళతో మాట్లాడడం! కానీ ఈ ఉత్సాహంతో పాటు, భద్రంగా ఉండటం కూడా చాలా ముఖ్యమైనదని ఆదిల్ నేర్చుకుంటున్నాడు.

తన గేమింగ్ ఖాతాను ఏర్పాటు చేసుకుని కొత్త గేమ్ రూమ్‌లలో చేరుతున్నప్పుడు, ఆదిల్ జాగ్రత్తగా ఉండాలి. అపరిచితులతో సంభాషణలను ఎలా నివారించుకోవాలో, ఎవరైనా తనను మోసగించడానికి ప్రయత్నిస్తే ఎలా గుర్తించాలో మరియు తనకు తెలియని వ్యక్తి తనని కలవాలని వస్తే ఏమి చేయాలో తెలుసుకోవడానికి అతనికి మీ సహాయం అవసరం. ఆదిల్‌తో కలిసి ఈ గేమింగ్ సాహసయాత్రకు వెళ్దాం మరియు అతను ఆన్‌లైన్‌లో భద్రంగా మరియు నమ్మకంగా ఆడగలడని నిర్ధారించుకుందాం!




## ఆన్‌లైన్ గేమింగ్ అంటే ఏమిటి?

ఆన్‌లైన్ గేమింగ్ అనేది డిజిటల్ ఆట యొక్క ఒక రూపం, ఇది ప్రజలు స్నేహితులతో కనెక్ట్ అవ్వడానికి, ఆనందించడానికి, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి మరియు కొత్త విషయాలను నేర్చుకోవడానికి వీలు కల్పిస్తుంది. సాంప్రదాయ ఆఫ్‌లైన్ గేమింగ్ మాదిరిగా కాకుండా, ఆటగాళ్ళు ఒకే పరికరాన్ని ఉపయోగించి భౌతిక స్థలాన్ని పంచుకుంటారు, ఆన్‌లైన్ గేమింగ్‌కు వివిధ ప్రదేశాలలో ఆటగాళ్ల మధ్య నిజ సమయములో ఒకరికొకరు జరిపే సంభాషణను, చర్చలను ప్రారంభించడానికి స్థిరమైన ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం! కంప్యూటర్లు, కన్సోల్‌లు మరియు మొబైల్ ఫోన్‌లతో సహా వివిధ పరికరాల్లో ఆటలను ఆడవచ్చు. అవి సరళమైన, సాధారణ ఆటలు లేదా ఎక్కువమంది ఆడే కష్టమైన ఆటలు కావచ్చు, ఇవి తరచుగా సాహసం, క్రీడలు, వ్యూహం మరియు రోల్-ప్లేయింగ్ వంటి విభిన్న పద్ధతులను కలిగి ఉంటాయి.

[1]eSafety Commissioner. (2024, February). Levelling up to stay safe: Young people's experiences navigating the joys and risks of online gaming. eSafety Research. https://esafety.gov.au

# ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా ఆడండి

amazon future engineer



ఆదిల్ ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లో ప్రయాణిస్తున్నప్పుడు భద్రమైన ఎంపికలు చేసుకోవడంలో అతనికి సహాయం చేయండి. మీరు తీసుకునే ప్రతి ఎంపిక ప్రత్యేకమైన ఫలితానికి దారి తీస్తుంది. ఆదిల్‌ను సురక్షితంగా ఉంచుకుందాం!

మీకు @గెట్ ది కాయిన్స్ _123 నుండి కొత్త ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది! కలిసి ఆడుకుందాం అని అడుగుతూ వారు సందేశం పంపారు. ఇప్పుడు ఆదిల్ ఏమి చేయాలి?

వారి కోరికను అంగీకరించి ఆడటం ప్రారంభించడం.

·ఇది ప్రమాదకరం కావచ్చు భద్రమైన ఎంపికను ప్రయత్నించండి.

·@గెట్ ది కాయిన్స్ _123 గురించి మరచిపోయి, అతని గురించి రిపోర్ట్ చేయడం.

·గొప్ప ఎంపిక! మరచిపోవడం మరియు రిపోర్ట్ చేయడం వలన తెలియని వారినుండి కలిగే అవసరం లేని దృష్టిని నివారించడంలో ఆదిల్‌కి సహాయమవుతుంది. ఆదిల్ క్షేమంగా ఆడుతూ ఉంటాడు.

ఆదిల్ ఆటలను వెతకటం ప్రారంభిస్తాడు. అవన్నీ చాలా సరదాగా మరియు ఉత్సాహంగా కనిపిస్తున్నాయి! కానీ అప్పుడు ఒక సందేశం కనిపిస్తుంది.

ఉచిత గేమ్ కాయిన్స్ పొందండి! మీ లాగిన్ సమాచారాన్ని పంచుకోండి!

ఇప్పుడు ఆదిల్ ఏం చేయాలి?

·నాణేలను పొందడానికి అతని లాగిన్ సమాచారాన్ని పంచుకోవడం

·అరెరే! ఆదిల్ ఖాతా హ్యాక్ అవుతుంది, మరియు అతను తను సాధించిన ప్రగతిని మరియు ఖాతాను కోల్పోతాడు. ఆదిల్ ఖాతాను సురక్షితంగా ఉంచడానికి వేరే ఎంపికను ప్రయత్నిద్దాం!

·సందేశాన్ని మరచిపోయి, దాని గురించి తెలపండి

అద్భుతమైన నిర్ణయం! నిజం అనిపించేలా చాలా మంచిదన్నట్టుగా ఉన్నటువంటి ఆఫర్లకు దూరంగా ఉండటం ద్వారా, ఆదిల్ తన ఖాతాను మోసాల నుండి రక్షించుకుంటాడు. అతను బాధపడకుండా గేమింగ్‌ను కొనసాగిస్తాడు.

ఆదిల్ తన ఆటను కొనసాగిస్తుండగా, ఒక కొత్త ఆటగాడు చాట్‌లో చేరాడు-హే, మీ వయస్సు ఎంత మరియు మీరు ఏ పాఠశాలకు వెళతారు? అని అడిగాడు. ఇప్పుడు

హే,నీ వయస్సు ఎంత మరియు నువ్వు ఏపాఠశాలకు వెళతారు?

ఆదిల్ ఏమి చేయాలి?

·వారికి సమాచారం ఇవ్వండి.

·అది సురక్షితం కాదు! వ్యక్తిగత వివరాలను పంచుకోవడం ప్రమాదకరం, ఎందుకంటే అవతలి వ్యక్తి మంచివాడో దుర్మార్గుడో మీకు తెలియదు. సురక్షితమైన ఎంపికను ప్రయత్నిద్దాం.

·ఇది వ్యక్తిగతమైనదనిచెప్పి ఆటను కొనసాగించండి.

·వారిని మరచిపోండి లేదా నిరోధించండి.

·గొప్ప ప్రతిస్పందన! ఆదిల్ తనను తాను రక్షించుకుంటాడు, దీని ద్వారా అతను ఆనందించవచ్చు.

# గేమింగ్‌లో వేధింపులు

## బెదిరింపు ప్రవర్తనలను గుర్తించడం మరియు వాటి గురించి తెలపడం

ఆన్లైన్ గేమ్లలో వేధింపులు ఆటగాళ్ళు ఇతరులను చెడుగా భావించేలా లేదా వారి అనుభవాన్ని నాశనం చేయడానికి చెడ్డ సందేశాలు, బెదిరింపులు లేదా మోసం చేసినప్పుడు జరుగుతాయి. ఇది గేమింగ్ను అసురక్షితంగా మరియు సరదాగా అనిపించకుండా చేస్తుంది, కానీ దానిని గుర్తించి రిపోర్ట్ చేయడం నేర్చుకోవడం ఆటను అందరికీ సానుకూలంగా ఉంచడంలో సహాయపడుతుంది.

### ఆన్‌లైన్ గేమ్‌లలో బెదిరింపు ఎలా ఉంటుంది?

<u>చెడు సందేశాలను పంపడం</u>: వారు మిమ్మల్ని అవమానించవచ్చు, బయపెట్టవచ్చు లేదా చెడుగా భావించేలా చేయవచ్చు.

<u>పుకార్లు వ్యాప్తి చేయడం</u>: వారు మీ గురించి ఇతర ఆటగాళ్లకు అబద్ధాలు చెప్పవచ్చు.

<u>మోసం లేదా నాశనం</u>: కొంతమంది ఆటగాళ్ళు ఉద్దేశపూర్వకంగా మోసం చేయవచ్చు లేదా మీ ఆట అనుభవాన్ని నాశనం చేయవచ్చు.

## బెదిరింపు ప్రవర్తనలకు స్పందించడం

<u>ప్రశాంతంగా ఉండండి</u>: కోపంతో ప్రవర్తించకండి; అవసరమైతే విరామం తీసుకోండి.

<u>బ్లాక్ లేదా మ్యూట్ చేయడం</u>: గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లు చెడుగా ప్రవర్తించే ఆటగాడిని నిశ్శబ్దం చేయడానికి లేదా మరచిపోవడానికి మిమ్మల్ని అనుమతిస్తాయి.

<u>రిపోర్ట్</u>: తదుపరి విభాగంలో, రిపోర్టింగ్ మెకానిజమ్‌ల గురించి మనం మరింత నేర్చుకుంటాము.







నమ్మకమైన పెద్దవారికి చెప్పండి: మీరు ఆన్‌లైన్ బెదిరింపులను ఎదుర్కొంటే లేదా చూసినట్లయితే, సహాయం కోసం సంప్రదించడం సరియైనదేనని గుర్తుంచుకోండి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా కౌన్సెలర్ వంటి నమ్మకమైన పెద్దలకు చెప్పడం వల్ల పెద్దగా మార్పు లభిస్తుంది మరియు మీకు మద్దతు లభిస్తుంది.

# బెదిరింపులను తెలపడం



## ఆటలలో రిపోర్టింగ్ మెకానిజమ్స్.

చెడు ప్రవర్తనను తెలపడం ద్వారా, ప్రతి ఒక్కరూ ఆటను ఆస్వాదించగల అనుకూల వాతావరణాన్ని సృష్టించడంలో మీరు పాత్ర పోషిస్తున్నారు.

ఆటగాడి గురించి రిపోర్ట్ చేయండి: ఎవరైనా అసభ్యంగా, బాధించేలా లేదా అనుచితమైన విషయాలు చెబుతుంటే, మీరు వారి గురించి రిపోర్ట్ చేయవచ్చు. గేమ్ మెనూలో లేదా ఆటగాడి ప్రొఫైల్‌లో "రిపోర్ట్" బటన్ కోసం చూడండి.

ఆటగాడిని మ్యూట్ చేయండి లేదా బ్లాక్ చేయండి: ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది పెడుతుంటే, చాలా ఆటలు వారిని మ్యూట్ చేయడానికి లేదా బ్లాక్ చేయడానికి మిమ్మల్ని అనుకూలిస్తాయి, దీని ద్వారా వారు మీకు సందేశాలు పంపలేరు లేదా మీ ఆటలలో వారు చేరలేరు.


గేమ్ సపోర్ట్‌ను సంప్రదించండి: పరిస్థితి తీవ్రంగా ఉందని మీరు భావిస్తే లేదా మీరు బెదిరింపులకు గురవుతున్నట్లు భావిస్తే, మీరు గేమ్ కస్టమర్ సపోర్ట్ టీమ్‌ను సంప్రదించవచ్చు. ఆటగాళ్లను రక్షించడానికి చర్య తీసుకోవడానికి వారు ఏమి జరిగిందో వివరించమని మిమ్మల్ని అడగవచ్చు. అటువంటి సందర్భాలలో, ఏదైనా తొలగించకూడదని గుర్తుంచుకోండి. బదులుగా, బెదిరింపుల స్క్రీన్‌షాట్‌లను సపోర్ట్ టీమ్‌తో పంచుకోవడానికి ప్రయత్నించండి!




మీరు లేదా మీకు తెలిసిన ఎవరైనా ఆన్‌లైన్‌లో తీవ్రమైన బెదిరింపులను ఎదుర్కొంటే, మీరు cybercrime.gov.in వద్ద ఉన్న నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌ను ఉపయోగించవచ్చు. తక్షణ సహాయం కోసం మీరు 1930 నంబరు ద్వారా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కూడా కాల్ చేయవచ్చు.

ఒక ఆటలో ఇద్దరు ఆటగాళ్ల మధ్య లభించిన స్క్రీన్‌షాట్‌ను చూడండి. ప్రతి వ్యక్తి ఎలా సంభాషిస్తున్నారో గమనించండి. మీరు ఈ పరిస్థితిని గేమ్ మోడరేటర్లకు తెలుపుతున్నట్లు ఊహించుకోండి. ఈ క్రింది ప్రశ్నలకు స్పష్టంగా సమాధానం ఇవ్వడం ద్వారా జరిగిన సంఘటనను వివరించడానికి రిపోర్టును టైప్ చేయడం ప్రాక్టీస్ చేయండి:

ఇది ఆన్‌లైన్ బెదిరింపా? సంభాషణలోని ఏ సందేశాలు చెడుగా కనిపిస్తున్నాయి? సందేశాలను అందుకున్న వ్యక్తి ఎలా భావిస్తున్నారని మీరు అనుకుంటున్నారు?



# భద్రతతో ఆడే ఆట

amazon future engineer

**మీ భద్రతతో ఆడే ఆట సెటప్‌ను తనిఖీ చేయండి!**

**మీకు వర్తించే అన్ని బాక్సులను ఎంచుకోండి.**

- [ ] నా ఖాతా ప్రైవేట్‌గా సెట్ చేయబడింది.
- [ ] నేను నిజ జీవితంలో నాకు తెలిసిన స్నేహితులతో మాత్రమే ఆడతాను.
- [ ] నా అసలు పేరు లేదా చిరునామా వంటి వ్యక్తిగత వివరాలను పంచుకోను.
- [ ] చెడుగా ప్రవర్తించే ఆటగాడి గురించి ఎలా తెలపాలో నాకు తెలుసు.
- [ ] ఇతర ఆటగాళ్ల నుండి వచ్చిన ఏదైనా లింక్సుపై క్లిక్ చేయకుండా ఉంటాను.
- [ ] నేను నా పాస్‌వర్డ్‌ను ప్రైవేట్‌గా మరియు భద్రంగా ఉంచుతాను.
- [ ] నేను ఆటలు ఆడడం నుండి క్రమం తప్పకుండా విరామం తీసుకుంటాను.
- [ ] నేను నా తల్లిదండ్రులతో/సంరక్షకులతో ఆటలో ఆడేనియమాలను చర్చించాను.
- [ ] నా ఆటలకు సంబందించిన వయస్సు రేటింగ్ మరియు కంటెంట్ హెచ్చరికలు నాకు తెలుసు.
- [ ] నేను ఆటలు ఆడడం మరియు ఇతర పనుల మధ్య ఆరోగ్యకరమైన సరిసమానత్వాన్ని కొనసాగిస్తాను.

## మీరు ఎంత భద్రంగా ఉన్నారు?

9 - 10 వరకు ఉన్న బాక్సులు: మీరు గేమింగ్ సేఫ్టీ ఛాంపియన్

7-8 వరకు ఉన్న బాక్సులు: మీరు సేఫ్టీ సావీ ప్లేయర్!

4-6 వరకు ఉన్న బాక్సులు: మీరు సేఫ్టీ అప్రెంటిస్, కానీ మెరుగుపరచడానికి అవకాశం ఉంది!

4 బాక్సుల కంటే తక్కువ: ఆటలు ఆడుతున్నప్పుడు సురక్షితంగా ఉండటానికి కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం ఉంది!

**గేమింగ్ స్నేహితుడిని లేదా స్నేహితుడిని పట్టుకోండి. సేఫ్ గేమింగ్ బడ్డీలుగా మారడానికి మీరిద్దరూ కలిసి ఈ ప్రతిజ్ఞను బిగ్గరగా చదవండి!**

నేను క్షేమంగా మరియు బాధ్యతగా ఆడతానని హామీ ఇస్తున్నాను.

నేను ఇతర ఆటగాళ్లతో దయగా మరియు గౌరవంగా ఉంటానని హామీ ఇస్తున్నాను.

నా వ్యక్తిగత సమాచారాన్ని రక్షించుకుంటానని మరియు దానిని ప్రైవేట్‌గా ఉంచుతానని హామీ ఇస్తున్నాను.

నేను ఆట నియమాలను పాటిస్తానని మరియు ఇతరులను కూడా అలాగే చేయమని ప్రోత్సహిస్తానని హామీ ఇస్తున్నాను.

నేను ఆటలో చూసే ఏదైనా భద్రత లేని ప్రవర్తనను తెలుపుతానని హామీ ఇస్తున్నాను.

గేమింగ్ ప్రపంచాన్ని అందరికీ భద్రమైన మరియు అనుకూల ప్రదేశంగా మార్చడానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.

**ఇప్పుడు మీరు అధికారికముగా భద్రతతో కూడిన ఆటను ఆడగలిగే స్నేహితులు!**

# జవాబు కీ

## ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా ఆడండి

·మీకు @గెట్ ది కాయిన్స్_123 నుండి కొత్త ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది! కలిసి ఆడుకుందాం అని అడుగుతూ వారు సందేశం పంపారు. ఇప్పుడు ఆదిల్ ఏమి చేయాలి?

·@గెట్ ది కాయిన్స్_123 గురించి మరచిపోయి, అతని గురించి రిపోర్ట్ చేయడం.

·గొప్ప ఎంపిక! మరచిపోవడం మరియు రిపోర్ట్ చేయడం వలన తెలియియని వారినుండి కలిగే అవసరం లేని దృష్టిని నివారించడంలో ఆదిల్‌కి సహాయమవుతుంది. ఆదిల్ క్షేమంగా ఆడుతూ ఉంటాడు.

ఆదిల్ ఆటలను వెతకటం ప్రారంభిస్తాడు. అవన్నీ చాలా సరదాగా మరియు ఉత్సాహంగా కనిపిస్తున్నాయి! కానీ అప్పుడు ఒక సందేశం కనిపిస్తుంది.

ఉచిత గేమ్ కాయిన్స్ పొందండి! మీ

లాగిన్ సమాచారాన్ని పంచుకోండి అని!

ఇప్పుడు ఆదిల్ ఏం చేయాలి?

·సందేశాన్ని మరచిపోయి, దాని గురించి తెలపండి

·అద్భుతమైన నిర్ణయం! నిజం అనిపించేలా చాలా మంచిదన్నట్టుగా ఉన్నటువంటిఆఫర్లకు దూరంగా ఉండటం ద్వారా, ఆదిల్ తన ఖాతాను మోసాల నుండి రక్షించుకుంటాడు. అతను బాధపడకుండా గేమింగ్‌ను కొనసాగిస్తాడు.

ఆదిల్ తన ఆటను కొనసాగిస్తుండగా, ఒక కొత్త ఆటగాడు చాట్‌లో చేరాడు-హే, మీ వయస్సు ఎంత మరియు మీరు ఏ పాఠశాలకు వెళతారు? అని అడిగాడు.

హే,నీ వయస్సు ఎంత మరియు నువ్వు ఏపాఠశాలకు వెళతారు?

ఇప్పుడు ఆదిల్ ఏమి చేయాలి?

·ఇది వ్యక్తిగతమైనదనిచెప్పి ఆటను కొనసాగించండి.

వారిని విస్మరించండి లేదా బ్లాక్ చేయండి

·గొప్ప ప్రతిస్పందన! ఆదిల్ తనను తాను రక్షించుకుంటాడు, దీని ద్వారా అతను ఆనందించవచ్చు.

## బెదిరింపులను తెలపడం

ఇది ఆన్‌లైన్ బెదిరింపా? సంభాషణలోని ఏ సందేశాలు చెడుగా కనిపిస్తున్నాయి? సందేశాలను అందుకున్న వ్యక్తి ఎలా భావిస్తున్నారని మీరు అనుకుంటున్నారు?

వృత్తాకారములో ఉన్న సందేశాలను చూడండి

ఏం జరిగింది? ఈ బెదిరింపు ప్రవర్తన ఎలా ఉంది? ఈ సందేశాలను ఎదుర్కొనే ఆటగాడికి ఇది ఎలా అనిపిస్తుంది?

ఒక ఆటగాడు మరొక ఆటగాడిని, నువ్వు "ఆటలో నువ్వు బాగా ఆడటంలేదు" అని చెప్పి, వారిని ఆట నుండి వెళ్లిపొమ్మని చెప్పి అవమానించాడు. ఇది బెదిరింపు ఎందుకంటే, మాటలు ఉద్దేశ్యపూర్వకంగా ఆటగాడిని తక్కువ చేసి, అవమానించి బాధించే విధంగా ఉన్నాయి. ఇవి ఎదుర్కొంటున్న ఆటగాడు బాధపడ్డాడు, ఇబ్బంది పడ్డాడు మరియు నిరుత్సాహపడ్డాడు.

